**ANDHRA PRADESH – PUBLIC EXAMINATIONS**

**PUBLIC EXAMINATIONS-MARCH-2016**

**GENERAL SCIENCE , Paper – I**

(Physical Sciences)

(Telugu Version)

**Time: $2\frac{1}{2}$ Hours** **Parts A and B** **Maximum Marks : 50**

# Class-10 - QUESTION PAPER ANALYSIS

## PHYSICS:

| CHAPTER / MARKS | 5 | 4 | 2 | 1 | ½ (PART-B) | TOTAL |
|---|---|---|---|---|---|---|
| 1-ఉష్ణం | | 1(15) | 1(2) | 1(9) | 1 | 7½ |
| 3-పరావర్తనం | | 1(16) | | 1(10) | 3 | 6½ |
| 5-సమతలాల వద్ద వక్రీభవనం | | 1(17) | 1(1) | | 1 | 6½ |
| 6-వక్రతలాల వద్ద వక్రీభవనం | | | | | 3 | 1½ |
| 7-కన్ను | | | 1(3) | | 1 | 2½ |
| 11-విద్యుత్ ప్రవాహం | | 1(18) | | 1(11) | 3 | 6½ |
| 12-విద్యుదయస్కాంతత్వం | 1(5) | | 1(4) | | 3 | 8½ |
| *Number in bracket indicates question number | | | | | | 39½ |

## CHEMISTRY:

| CHAPTER / MARKS | 5 | 4 | 2 | 1 | ½ (PART-B) | TOTAL |
|---|---|---|---|---|---|---|
| 2-రసాయన సమీకరణాలు | | 1(19) | | 1(12) | 1 | 5½ |
| 4-ఆమ్లాలు – క్షారాలు | | | 1(5) | | 7 | 5½ |
| 8-పరమాణు నిర్మాణం | | 1(20) | 1(6) | | 2 | 7 |
| 9-ఆవర్తన పట్టిక | | | 1(7) | 1(13) | 2 | 4 |
| 10-రసాయన బంధం | | 1(21) | | | 1 | 4½ |
| 13-లోహ శాస్త్రం | 1(5) | | | | 1 | 5½ |
| 14-కర్బన సమ్మేళనాలు | | 1(22) | 1(8) | 1(14) | 1 | 7½ |
| *Number in bracket indicates question number | | | | | | 39½ |

ప్రశ్న పత్రం నందు ఫిజిక్స్ నందు మరియు కెమిస్ట్రీ నందు గరిష్ఠంగా 39½ మార్కులకు ప్రశ్నలను ఇవ్వవచ్చును.

పాఠ్య పుస్తకములో **7** పాఠాలు ఉన్నాయి కనుక ఒక్కో పాఠానికి సరాసరిన **5**½ మార్కులను కేటాయించవచ్చును.

లేదా సరాసరిన ఒక్కో పాఠం నుండి కనిష్ఠంగా **4** లేదా **5** మార్కులు మరియు గరిష్ఠంగా **6** లేదా **7** మార్కులను కేటాయించవచ్చును.

ఈ ప్రశ్న పత్రము నందు **6** వ పాఠం నుండి కేవలం **1**½ మార్కులు పొందేలా మరియు **7** వ పాఠం నుండి **2**½ మార్కులు పొందేలా ప్రశ్నలు ఇవ్వబడినాయి. అయినప్పటికీ మిగిలిన అన్ని పాఠ్యాంశాలకు సంబంధించి మార్కుల కేటాయింపు సక్రమంగా ఉంది.

కనుక ఈ అంశాన్ని పరిగణించవలసిన అవసరం లేదు.

**(12** వ పాఠం లో ఇవ్వబడిన **2** మార్కుల ప్రశ్నను **6** వ పాఠం నుండి ఇచ్చి ఉంటే సమం అయ్యేది అని భావన. అయినప్పటికీ ఇబ్బంది లేదు.)

ప్రశ్నల కేటాయింపులో వివిధ కాన్సెప్ట్స్ పై ప్రశ్నలు ఇవ్వడం జరిగినది. మంచి పరిణామం.

ఈ ప్రశ్న పత్రం తయారు చేయడానికి పేపర్ సెట్టర్ ముందస్తు ప్రణాళిక ప్రకారం ఏ పాఠం నుండి ఎన్ని మార్కులకు, ఏ ప్రశ్నలు ఇవ్వాలి అని ఆలోచించి ప్రశ్నా పత్రం ఇచ్చారని అభిప్రాయము.

ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకోవడం ద్వారానే ఇలాంటి ప్రశ్నా పత్రం ఇవ్వడం సాధ్యపడుతుంది.

**NAGA MURTHY- 9441786635**
**Contact at : nagamurthysir@gmail.com**
**Visit at : nagamurthy.weebly.com**

**అయితే** ప్రశ్న పత్రం సరళిపై మిశ్రమ స్పందన కనబడుతున్నది. ఎందువల్లనంటే

**చాలా మంది టీచర్లు ముందు నుండి భావిస్తున్న ముఖ్యమైన భావనలు అనుకున్న అంశాలపై ప్రశ్నలు ఇవ్వబడలేదు.**

(ఉదాహరణకు ఉష్ణం పాఠంలో విశిష్టోష్ణం, ప్రయోగం, పొగమంచు, తుషారం వంటివి ; రసాయన చర్యలు పాఠంలో సమీకరణాలను తుల్యం చేయడం, కొరాసిన్, ర్యాన్సిడిటీ వంటివి; పరావర్తనం పాఠంలో పుటాకార దర్పణం ప్రయోగం, కిరణ చిత్రాలు, సమస్యలు వంటివి; ఆమ్లాలు పాఠంలో ఆమ్లాల విద్యుత్ వాహకత, స్ఫటిక జలం వంటివి; సమతలాల వద్ద వక్రీభవనం పాఠంలో సంపూర్ణాంతర పరావర్తనం వంటివి; వక్రతలాల వద్ద వక్రీభవనం పాఠం లో కటకాల నాభ్యంతరం ప్రయోగం, కిరణ చిత్రాలు వంటివి; కన్ను పాఠంలో దృష్టి దోషాలు వంటివి; మూలకాల వర్గీకరణ పాఠంలో ధర్మాల మార్పు (సాధారణ అంశాలు) వంటివి; విద్యుత్ ప్రవాహం పాఠంలో నిరోధాల శ్రేణి సంధానం, సమాంతర సంధానం, ఓం నియమం వంటివి; కార్బన్ పాఠంలో కర్బన సమ్మేళనాల నామీకరణ, సంకలన చర్యలు, ఎస్టరిఫికేషన్ వంటివి;)

అయితే ఇవన్నీ ఇవ్వాలంటే ప్రశ్నా పత్రం నిడివి సరిపోదు.

కొన్నింటిని మనం ముఖ్యమైనవిగా భావించబట్టి మనకు అలా అనిపిస్తుంది. అంతే తప్ప నిజానికి ముఖ్యమైన ప్రశ్నలని ఎవరు నిర్ణయించగలరు?

ఒకసారి మనం ప్రశ్నా పత్రం లో ఇవ్వబడిన ప్రశ్నలను పరిశీలిస్తే :

**1 వ ప్రశ్న** – **5** పాఠంలో **22** వ ప్రశ్న
**2 వ ప్రశ్న** – **1** పాఠంలో **10** వ ప్రశ్న
**3 వ ప్రశ్న** – **6** పాఠంలో **5** వ ప్రశ్న
**4 వ ప్రశ్న** – **12** పాఠంలో **28** వ ప్రశ్న
**5 వ ప్రశ్న** – **4** పాఠంలో **7** వ ప్రశ్న
**6 వ ప్రశ్న** – **8** పాఠంలో **9** వ ప్రశ్న
**7 వ ప్రశ్న** – **9** పాఠంలో **202** పేజి నందు పట్టిక రూపంలో ఉన్నది.
**8 వ ప్రశ్న** – **14** పాఠంలో ఊహించని ప్రశ్న
**9 వ ప్రశ్న** – **1** పాఠంలో ప్రత్యేకమైన ప్రశ్న
**10 వ ప్రశ్న** – **3** పాఠంలో సాధారణమైన , సులభమైన ప్రశ్న
**11 వ ప్రశ్న** – **11** పాఠంలో **5** వ ప్రశ్న
**12 వ ప్రశ్న** – **2** పాఠంలో **19** వ ప్రశ్న
**13 వ ప్రశ్న** – **9** పాఠంలో సాధారణమైన , సులభమైన ప్రశ్న
**14 వ ప్రశ్న** – **14** పాఠంలో అనుకోని ప్రశ్న
**15 వ ప్రశ్న** – **1** పాఠంలో **6** వ ప్రశ్న
**16 వ ప్రశ్న** – **3** పాఠంలో **20** వ ప్రశ్న
**17 వ ప్రశ్న** – **5** పాఠంలో **16** వ ప్రశ్న
**18 వ ప్రశ్న** – **11** పాఠంలో **7** వ ప్రశ్న
**19 వ ప్రశ్న** – **2** పాఠంలో **7** వ ప్రశ్న
**20 వ ప్రశ్న** – **8** పాఠంలో ముఖ్యమైన ప్రశ్నగా అందరూ భావించే ప్రశ్న
**21 వ ప్రశ్న** – **10** పాఠంలో **18** వ ప్రశ్న
**22 వ ప్రశ్న** – **14** పాఠంలో **28** వ ప్రశ్న
**23 వ ప్రశ్న** – **12** పాఠంలో **24** వ ప్రశ్న
**24 వ ప్రశ్న** – **13** పాఠంలో **17** వ ప్రశ్న

**దాదాపు అన్నీ ప్రశ్నలు పాఠాల వెనుక వైపు ఇవ్వబడిన ప్రశ్నలే ఉన్నాయి. ఇలా ఇవ్వకుండా కిర్కాఫ్ నియమాల మీద సమస్యలు గానీ లేదా కర్బన సమ్మేళనాల నామకరణం గానీ లేదా కటకాలు మరియు దర్పణాలలో సమస్యలు కనుక ఇచ్చి ఉంటే విద్యార్థులు చాలా ఇబ్బంది పడేవారు.**
**అదే విధంగా బిట్ పేపర్ నందు కూడా బాగా తెలిసిన సులభమైన బిట్స్ , పాఠాల వెనుకవే ఎక్కువగా ఉన్నాయని విద్యార్థులు చెప్పారు.**

**సంతోషం. అయితే ప్రభుత్వ పాఠశాలలో ఉండే అందరు విద్యార్థులను దృష్టిలో ఉంచుకునేలా ప్రశ్న పత్రం ఇవ్వాలంటే కనీసం సగం ప్రశ్నలనైనా కొన్ని ముఖ్యమైనవని చెప్పబడే భావనల నుండి ఇస్తే బావుంటుందేమో! అని భావన. (ఈ ప్రశ్నా పత్రంతో 80 శాతం పైగా ఏకీభవిస్తున్నారు.)**

ఇది సి.సి.ఇ. విధానంలో ఇవ్వబడిన ప్రశ్నా పత్రం అయితే కాదు. సామర్థ్యాల వారీగా ఏ విధమైన ప్రాధాన్యత కనబడలేదు.

## ఏదేమైనా గత సంవత్సరం ప్రశ్నా పత్రం కంటే ఈ సంవత్సరం ప్రశ్నా పత్రం మెరుగ్గా ఉందని భావిస్తున్నాము.

**ఈ పేపర్ ను బట్టి రాబోవు సంవత్సరాలలో ఇలాంటి ప్రశ్నలు రావచ్చని ఊహించలేము.**

**సి.సి.ఇ. విధానంలో బాగా విద్యార్థులను తయారు చేయడంలో కృతకృత్యులము కాగలమని భావిస్తున్నాము.**

# ప్రశ్నా పత్రం తయారు చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదములు.

మరో ముఖ్యమైన విషయం

ప్రశ్న పత్రం విద్యార్థుల స్థాయిని అంచనా వేసేదిగా ఉండాలి గానీ వారి ఐ.క్యూ. ని కనిపెట్టేదిగా ఉండకూడదు.

ఈ ఎగ్జామ్స్ కేవలం కామన్ ఎగ్జామ్స్ (పబ్లిక్ ఎగ్జామ్స్) అని దృష్టిలో ఉంచుకుని ప్రశ్నలను రూపొందించాలనే తప్ప, టాలెంట్ టెస్ట్ లకు ప్రశ్నలు తయారు చేసేట్లుగా ఉందరాదు.

ప్రశ్న పత్రం ఉపాధ్యాయుని (తయారు చేసిన) ప్రతిభకు పట్టం కట్టేదిగా ఉండరాదు. అది విద్యార్థుల స్థాయిలో ఉండాలి. ఉపాధ్యాయులు ఎగ్జామ్స్కు విద్యార్థులను తయారు చేయించడంలో ప్రశ్నలను తారుమారు చేసి, ఇంటర్నెట్ల నుండి వెదికి, కఠిన ప్రశ్నలను రూపొందించి ఉపయోగించవచ్చు కానీ

కామన్గా రూపొందించే ప్రశ్న పత్రాలను ప్రభుత్వ పాఠశాలలలో ఉండే అన్ని స్థాయిల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని తయారు చేయాలని మరువరాదు.

దయచేసి ఇటువంటి అభిప్రాయాలను సహృదయంతో, స్ఫూర్తిగా తీసుకుని ముమ్ముందు కాలంలో పేపర్ సెట్టర్స్గా వ్యవహరించే ఉపాధ్యాయ మిత్రులు ఈ ప్రశ్నా పత్రం లాగానే ముందుగా ఒక నమూనా తయారు చేసుకుని, పాఠాల వారీగా కొన్ని భావనలను ఎంపిక చేసుకుని అన్ని పాఠాలకు తగు ప్రాధాన్యత లభించే విధంగా మరియు విభిన్న భావనల మీద ప్రశ్నలను విద్యార్థుల స్థాయిలో , అవగాహన మరియు వివేచనాత్మక ప్రశ్నలను ఇవ్వడం ద్వారా మంచి ప్రశ్న పత్రం రూపొందించగలరు.

**NOT ONLY TEXT BOOK MAY CHILD FRIENDLY**
**BUT ALSO QUESTION PAPER SHOULD BE CHILD FRIENDLY**

**NAGA MURTHY- 9441786635**
**Contact at : nagamurthysir@gmail.com**
**Visit at : nagamurthy.weebly.com**